

http://amaravathivelugu.com

RNI No. : APTEL/2022/85169

అమరావతి తెలుగు

సంచలన తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

పాత్రికేయులుగా పని చేయాలన్న ఉత్సాహం
మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన
తెలుగులో రాయగలిగిన భాషా పరిజ్ఞానం ఉన్న
ఔత్సాహికులకు ఇదే మా ఆహ్వానం

అనంతపురం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో
న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను.
విషయ పరిజ్ఞానంతో పాటు సామాజిక,
రాజకీయ అవగాహన కలిగి స్థానికులై ఉండాలి.
వివరాలకు సంప్రదించండి :
జానపాటి వెంకట రమేష్ బాబు ఎడిటర్
9440814576

సంపుటి : 04 సంచిక : 176 ప్రచురణ : శ్రీ సత్యసాయి/అనంతపురం ఎడిటర్ : జానపాటి వెంకట రమేష్ బాబు మంగళవారం, అక్టోబరు 27, 2026 పేజీలు : 4 వెల : ₹2/-

Circulated at Guntur, Palnadu, Bapatla, Chittoor, Tirupati, Madanapalli, Kurnool, Nandyal, Visakapatnam, Vijayawada, Kadikana, Kadapa, Nellore, Rajamendravaram



సొంత ఇలాకలో వైఎస్ జగన్‌కి...

భారీ షాక్..!!

- అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన అధికారం కోల్పోయ్యారు
- ఆ పార్టీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది
- తాజాగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో
- ఆయనకు గట్టి ఎదురు దెబ్బ తగులుతోంది
- సొంత గడ్డ పులివెందులలో జగన్‌కు టీడీపీ గట్టి ఝలక్

2

రాహుల్ గాంధీకి తప్పిన...

ప్రమాదం..!!

- యూపీ హైవేపై ఢీకొన్న కాన్వాయ్
- యూపీలోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వేపై
- ఈ ఘటన చోటుచేసుకుంది
- ఈ ప్రమాదంలో రాహుల్ గాంధీ
- సురక్షితంగా బయటపడ్డారు

2 లో





కాంగ్రెస్ 'మెగా ర్యాలీ' వాయిదా

పడుతుందా?

: సంకేతాలిచ్చిన ఖర్గే

- కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి
- నవంబరు 1న మెగా ర్యాలీకి పిలుపునిచ్చింది కాంగ్రెస్
- వ్యాపారుల అభ్యర్థనపై అతి త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం
- బిల్లీలో నవంబరు 1న ర్యాలీని షెడ్యూల్ చేశాం
- దీనిపై వర్తక సంఘాలు అప్పీల్ చేశాయి..
- మేం చేసే ఈ ఆందోళన ప్రజల కోసమే...
- ఓటు చోరీ అనేది చాలా తీవ్రమైన అంశం..
- భవిష్యత్తు కోసం కలలు కనే విద్యార్థులకు సాయం అందదు
- వ్యాపార సంఘాల అభ్యర్థనను మేం పరిగణనలోకి తీసుకుంటాం
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలనే డిమాండుతో నవంబరు 1న మెగా ర్యాలీకి పిలుపునిచ్చింది కాంగ్రెస్. అయితే, పండగ వేళ ఈ ఆందోళన కారణంగా తాము నష్టపోతామని, ర్యాలీని వాయిదా వేసుకోవాలని దేశ రాజధానిలో వ్యాపార సంఘాలు అభ్యర్థించిన సంగతి తెలిసిందే. దీనికి కాంగ్రెస్ సానుకూలంగా ఉన్నట్లు కన్పిస్తోంది. వ్యాపారుల అభ్యర్థనపై అతి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోమవారం వెల్లడించారు. "దిల్లీలో నవంబరు 1న ర్యాలీని షెడ్యూల్ చేశాం. దీనిపై వర్తక సంఘాలు అప్పీల్ చేశాయి. వారి అభ్యర్థనపై ఈరోజు లేదా రేపటిలోగా పార్టీ నాయకత్వం చర్చించి ఓ నిర్ణయం

..2వ పేజీలో

కూటమి మిత్రధర్మంలో ఎలాంటి...

మినహాయింపులూ ఉండవ్..!!

స్థానిక ఎన్నికలు, కూటమితో సమన్వయంపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు.


స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా కూటమి జెండా ఎగరాల్సిందే..

స్థానిక ఎన్నికలు, కూటమితో సమన్వయంపై నేతలకు సీఎం దిశానిర్దేశం

- 2024 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం..
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ముందుకెళ్తున్నాం..
- ఆ ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు చంద్రబాబు పిలుపు
- 'చెప్పాం-చేస్తున్నాం' ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని ఆదేశం..
- 2019 ఎన్నికల్లో 151 సీట్లతో అధికారంలోకి వచ్చి అరాచకాలకు పాల్పడిన వైకాపా
- 2024లో ప్రజలు 11 సీట్లే ఇచ్చి తిరుగుబాటు చేశారన్నారు...
- ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేశాం...
- ప్రతి వర్గానికి ప్రయోజనం చేకూర్చేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం
- ఈ విషయాలను ప్రజలకు వివరించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు
- కార్యకర్తలు మిత్ర ధర్మాన్ని పాటిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలవాలి
- 2024 ఎన్నికల కంటే ప్రతి బూత్‌లోనూ అధిక ఓట్లు సాధించాలి :సీఎం చంద్రబాబు

2 లో

అమరావతి: కూటమి పార్టీల మధ్య మిత్ర ధర్మం విషయంలో ఎలాంటి మినహాయింపులూ ఉండవని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా కూటమి జెండా ఎగరాల్సిందేనని చెప్పారు. గొడ్డలి పార్టీ అధినేత తన స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడంతో పాటు కుటుంబ బంధాలనూ పట్టించుకోరని ధ్వజమెత్తారు. సోమవారం ఉదయం తెదేపా నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, కూటమితో సమన్వయంపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ముందుకెళ్తున్నామని, ఆ ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. 'చెప్పాం-చేస్తున్నాం' ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. 2019 ఎన్నికల్లో 151 సీట్లతో అధికారంలోకి వచ్చి అరాచకాలకు పాల్పడిన వైకాపాకు.. 2024లో ప్రజలు 11 సీట్లే ఇచ్చి తిరుగుబాటు చేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతోపాటు ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేశామన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి,



నేడు ఆర్థిక వ్యవస్థలపైనా...

యుద్ధాలు!

సైబర్ టెర్రరిస్టులతో బ్యాంకింగ్ వ్యవస్థకు ముప్పు

ఆర్థిక వ్యవస్థలపైనా యుద్ధాలు జరుగుతాయి...

ఆర్థిక వ్యవస్థలపై దాడులతోనూ ఒక దేశాన్ని బలహీనపరచవచ్చు

కాలం చెల్లిన విధానాలు, శిక్షణ, టూల్స్‌తో వీటిని ఎదుర్కోలేం

ఆధునిక వ్యవస్థలు, నైపుణ్యం గల మానవ వనరులు తప్పనిసరి : మోదీ

భువనేశ్వర్ : నేటి కాలంలో ఆయుధాలతో సంప్రదాయ యుద్ధాలు మాత్రమే జరగవని, ఆర్థిక వ్యవస్థలపైనా యుద్ధాలు జరుగుతాయని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. అందువల్ల దేశ బ్యాంకింగ్ వ్యవస్థను సైబర్ టెర్రరిస్టుల బారి నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. భువనేశ్వర్‌లో రూ.169 కోట్లతో ఏర్పాటు చేసిన ఆర్బీఐ డేటా సెంటర్, సైబర్ సెక్యూరిటీ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌లను ప్రధాని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్థిక వ్యవస్థలపై దాడులతోనూ ఒక దేశాన్ని బలహీనపరచవచ్చని



..2వ పేజీలో

ఏపీ మున్సిపల్ ఎన్నికలు..

పోస్టల్ బ్యాలెట్‌పై ఎస్ఈసీ

కొత్త మార్గదర్శకాలు

విజయవాడ : మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ముద్రణపై ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు



జారీ చేసింది. పోస్టల్ బ్యాలెట్లలో అభ్యర్థుల పేర్ల ముద్రణకు సంబంధించి పాత నిబంధనలను ఎన్నికల సంఘం సవరించింది. తాజా మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థులను మూడు కేటగిరీలుగా విభజిస్తూ నిర్ణయం తీసుకుంది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఇతర అభ్యర్థులుగా విభజించింది. పోస్టల్ బ్యాలెట్ ప్యానెల్‌పై అభ్యర్థి పేరు, పార్టీ పేరును మొదట తెలుగులో, కింద ఆంగ్లంలో ముద్రించాలని ఎస్ఈసీ సూచించింది. పోస్టల్ బ్యాలెట్ పత్రాలపై ఎలాంటి ఎన్నికల గుర్తులు (సింబల్స్) ముద్రించరాదని ఎన్నికల సంఘం మరోసారి స్పష్టం చేసింది. ఏ రాజకీయ పార్టీకి చెందని స్వతంత్ర అభ్యర్థుల పేర్ల కింద తెలుగు, ఆంగ్లంలో అని ముద్రించాలని పేర్కొంది. సాధారణ బ్యాలెట్ పత్రం, పోస్టల్ బ్యాలెట్ పత్రం రెండింటిలోనూ అభ్యర్థుల పేర్ల వరుసక్రమం ఒకే విధంగా ఉంటుందని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) వెల్లడించింది.



దూసుకొస్తున్న...

'అర్నబ్' తుపాను..!!

గంటకు 15 కి.మీ వేగంతో..

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగండం తుపానుగా బలపడింది

'అర్నబ్' తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో కదిలింది

సోమవారం అర్ధరాత్రికి తీవ్ర తుపానుగా మారుతుంది..

మంగళవారానికి అతి తీవ్ర తుపానుగా బలపడుతుంది..

బుధవారం ఉదయం బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం

సోమ, మంగళ, బుధవారాలలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి

జాగ్రత్తలు పాటించాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది

2 లో

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగండం తుపానుగా బలపడిందని వాతావరణ శాఖ తెలిపింది. 'అర్నబ్' తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో కదిలిందని వెల్లడించింది. ప్రస్తుతం విశాఖకు 650,

సొంత ఇలాకలో వైఎస్ జగన్‌కి గట్టి షాక్..!!

అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన అధికారం కోల్పోయ్యారు
ఆ పార్టీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది
తాజాగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో
ఆయనకు గట్టి ఎదురు దెబ్బ తగులుతోంది
సొంత గడ్డ పులివెందులలో జగన్‌కు టీడీపీ గట్టి ఝలక్

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన అధికారం కోల్పోయ్యారు. ఆ పార్టీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది. తాజాగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయనకు గట్టి ఎదురు దెబ్బ తగులుతోంది.

కడప : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన అధికారం కోల్పోయ్యారు. ఆ పార్టీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది. తాజాగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయనకు గట్టి ఎదురు దెబ్బ తగులుతోంది. సొంత గడ్డ పులివెందులలో వైఎస్ జగన్‌కు టీడీపీ గట్టి ఝలక్ ఇచ్చింది. పులివెందులలో మొత్తం 40 మున్సిపల్ వార్డుల్లో 20 టీడీపీకి ఏకగ్రీవమయ్యాయి. మరో 20 వార్డులతోపాటు చైర్ పర్సన్ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. అలాగే జిల్లాలోని కడప కార్పొరేషన్‌తోపాటు 8 మున్సిపాలిటీలను



టీడీపీ కైవసం చేసుకుంది. జిల్లాలో 9కిగాను 6 మున్సిపల్ చైర్మన్ స్థానాలు టీడీపీ ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఇక కడప జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు.. రాజంపేట (టీడీపీ), ప్రొద్దుటూరు(టీడీపీ), బద్వేలు(టీడీపీ), మైదుకూరు (టీడీపీ)తో పాటు రెండు నగర పంచాయతీలు కమలాపురం (టీడీపీ), ఎర్రగుంట్ల(బీజేపీ) చైర్‌పర్సన్ పదవులను కూటమి పార్టీలు ఏకగ్రీవంగా గెలుచుకున్నాయి. రాజంపేటలో 32 వార్డుల్లో..14 టీడీపీకి, ఒకటి జనసేనకు ఏకగ్రీవమయ్యాయి. ప్రొద్దుటూరులో 52 వార్డుల్లో.. టీడీపీ అభ్యర్థులు 51చోట్ల, బీజేపీ అభ్యర్థి ఓ చోట ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బద్వేలులో 40 వార్డుల్లో టీడీపీ 35, జనసేన 2 ఏకగ్రీవంగా గెలుచుకున్నాయి. ఇద్దరు ఇండిపెండెంట్లు కూడా పోటీ లేకుండా గెలిచారు. దీంతో నవంబర్1న 39వ వార్డులో మాత్రమే ఎన్నిక జరుగనుంది. మైదుకూరులో 32 వార్డులకు 17 చోట్ల టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 15 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. కమలాపురం నగర పంచాయతీలో 23 వార్డుల్లో.. టీడీపీ 22 ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఓ వార్డులో బీజేపీ ఏకగ్రీవమైంది. ఎర్రగుంట్ల నగర పంచాయతీలో 28 వార్డుల్లో.. టీడీపీకి 17, బీజేపీకి 10 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 7వ వార్డుకు ఎన్నిక జరగనుంది. కడప కార్పొరేషన్‌లో 66 డివిజన్లున్నాయి. ఇందులో టీడీపీ 47, బీజేపీ 2, జనసేన 1 వార్డుల్లో ఏకగ్రీవమయ్యాయి. ఇక్కడ మేయర్ స్థానంతో పాటు మరో 16 డివిజన్లకు ఎన్నిక జరగనుంది.

నేడు ఆర్థిక వ్యవస్థలపైనా యుద్ధాలు!

(మొదటిపేజీ తరువాయి) చెప్పారు. మన దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతున్న ఈ తరుణంలో మన బ్యాంకింగ్ వ్యవస్థను సైబర్ క్రిమినల్స్, సైబర్ టెర్రరిస్టుల దాడుల నుంచి కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. కాలం చెల్లిన విధానాలు, శిక్షణ, టూల్స్‌తో వీటిని ఎదుర్కోలేమని వివరించారు. అందుకు ఆధునిక వ్యవస్థలు, నైపుణ్యం గల మానవ వనరులు తప్పనిసరి అని పేర్కొన్నారు.

కూటమి మిత్రధర్మంలో ఎలాంటి..
మినహాయింపులూ ఉండవ్..!!

(మొదటిపేజీ తరువాయి) ప్రతి వర్గానికి ప్రయోజనం చేకూర్చేలా రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఈ విషయాలను ప్రజలకు వివరించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కూటమి పార్టీల కార్యకర్తలు మిత్ర ధర్మాన్ని పాటిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలవాలని, క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పొత్తులు, రిజర్వేషన్లు, సామాజిక సమీకరణాల కారణంగా పోటీ చేసే అవకాశం దక్కని వారికి నామినేటెడ్ పదవుల ద్వారా గుర్తింపుఇస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి ఓటరూ పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేసేలా చూడాలని, 2024 ఎన్నికల కంటే ప్రతి బూత్‌లోనూ అధిక ఓట్లు సాధించాలని చంద్రబాబు సూచించారు.

దూసుకొస్తున్న 'అర్నబ్' తుపాను..!!

(మొదటిపేజీ తరువాయి) కాకినాడకు 730, మచిలీపట్నానికి 830, బాపట్లకు 900 కిలోమీటర్ల కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం అర్ధరాత్రికి తీవ్ర తుపానుగా.. మంగళవారానికి అతి తీవ్ర తుపానుగా బలపడుతుందని అధికారులు చెప్పారు. బుధవారం ఉదయం బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. సోమ, మంగళ, బుధవారాలలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని.. జాగ్రత్తలు పాటించాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

పార్లమెంట్ ఆవరణలో అగ్నిప్రమాదం

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో వాహనాలకు నంబరు లేకున్నా, మార్పింగ్ చేసినా, తప్పుడు నంబరు రాసినా, సరైనా పత్రాలు లేకపోయినా పోలీసులు జరిమానా



విధించేవారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో వాహనాలకు నంబరు లేకున్నా, మార్పింగ్ చేసినా, తప్పుడు నంబరు రాసినా, సరైనా పత్రాలు లేకపోయినా పోలీసులు జరిమానా విధించేవారు. తాజాగా ఇలాంటి వాహనాలను నడిపితే తనిఖీ సమయంలో వాటిని సీజ్ చేసి చీటింగ్ కేసులు నమోదు చేస్తున్నారు.

కాంగ్రెస్ 'మెగా ర్యాలీ' వాయిదా పడుతుందా?

(మొదటిపేజీ తరువాయి) తీసుకుంటుంది. మేం చేసే ఈ ఆందోళన ప్రజల కోసమే. ఓటు చోరీ అనేది చాలా తీవ్రమైన అంశం. ప్రజలకు ఓటు వేసే హక్కు లేకపోతే.. ఏ వర్తకుడు కూడా వ్యాపారం చేసుకోలేరు. భవిష్యత్తు కోసం కలలు కనే విద్యార్థులకు ఎలాంటి సాయం అందదు. అందుకే ఈ మెగా ర్యాలీకి పిలుపునిచ్చాం. అయినప్పటికీ, వ్యాపార సంఘాల అభ్యర్థనను మేం పరిగణనలోకి తీసుకుంటాం" అని ఖర్గే వివరించారు. దిల్లీలోని రామ్‌లీలా మైదానం వరకు ఈ ర్యాలీ చేపట్టాలని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి నిర్ణయించింది. ఇందులో దాదాపు 10లక్షల మంది పాల్గొనే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. దీంతో దిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. అయితే, దీపావళి సీజన్ సమయంలో ఈ ర్యాలీ నిర్వహించడం వల్ల తమ వ్యాపారాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ఆందోళన వ్యక్తం చేసింది. ట్రాఫిక్ మళ్లింపులు, ఇతర కారణాలతో ఆ ఒక్కరోజే తాము రూ.3 వేల కోట్ల మేర నష్టపోయే అవకాశం ఉందని పేర్కొంది. నవంబరు 10 వరకు ఈ ర్యాలీని వాయిదా వేయాలని అభ్యర్థించింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే సీటీఐ ఛైర్మన్ బ్రిజేశ్ గోయల్.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ పంపారు. రామ్‌లీలా మైదానానికి చుట్టుపక్కల 5 కిలోమీటర్ల పరిధిలోనే దాదాపు 20 అతిపెద్ద హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లు ఉన్నాయి. చాందీని చౌక్, సర్దార్ బజార్, చావిడీ బజార్, కరోల్ బాగ్ వంటి మార్కెట్లలో పండగ సీజన్‌లో విపరీతమైన రద్దీ ఉంటుంది.

కోనసీమ జిల్లాలో ఓఎన్‌జీసీ..
గ్యాస్ లీక్ కలకలం

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓఎన్‌జీసీ పైప్‌లైన్ నుంచి గ్యాస్ ఘటన కలకలం రేపింది. అంబాజీపేట మండలంలో మాచవరం వరి పొలాల్లో పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకైంది.



గ్యాస్ వాసన రావడంతో గ్రామస్థులు ఆందోళనకు గురయ్యారు. ఓఎన్‌జీసీ సాంకేతిక సిబ్బంది అప్రమత్తమై లీకేజీని అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదని ఓఎన్‌జీసీ అధికారులు తెలిపారు. పరిస్థితిని జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తోంది.

రాహుల్ గాంధీకి తప్పిన ప్రమాదం..!!

యూపీ హైవేపై ఢీకొన్న కాన్వాయ్...యూపీలోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వేపై ఈ ఘటన చోటుచేసుకుంది
ఈ ప్రమాదంలో రాహుల్ గాంధీ సురక్షితంగా బయటపడ్డారు

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాన్వాయ్‌కు ప్రమాదం చోటుచేసుకుంది. యూపీలోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వేపై ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రాహుల్ గాంధీ సురక్షితంగా బయటపడ్డారు. కాన్వాయ్‌లోని వాహనాలు ఒకదానికొకటి ఢీకొట్టుకోవడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సిబ్బందికి గాయాలయ్యాయి.

యూపీలో రాహుల్‌గాంధీ కాన్వాయ్‌కు ప్రమాదం జరిగింది. పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వేపై కాన్వాయ్‌లోని వాహనాలు ఒకదానికొకటి ఢీకొట్టుకున్నాయి. కాన్వాయ్‌లోని 5కార్లు, ఒక అంబులెన్స్ ఒకదానికొకటి ఢీకొట్టుకున్నాయి. ఈ ఘటనలో కాన్వాయ్‌లోని రాహుల్ భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో రాహుల్ గాంధీ ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో కాన్వాయ్‌లోని వాహనాలు తీవ్రంగా దెబ్బ తినగా.. ఇద్దరు సిబ్బందికి గాయాలయ్యాయి. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదం నుండి రాహుల్ గాంధీ పూర్తిగా క్షేమంగా బయటపడటంతో కాంగ్రెస్ శ్రేణులు, కాన్వాయ్ సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. అయితే కాన్వాయ్ వేగంగా వెళ్తున్న సమయంలో అకస్మాత్తుగా బ్రేకులు వేయడంతో వెనుక ఉన్న వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో ఈ ప్రమాదం



చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదం గురించి సమాచారం తెలుసుకున్న స్థానిక హలియాపూర్ పోలీసులు.. వెంటనే ఆఘమేఘాల మీద ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన సిబ్బందిని అంబులెన్స్‌లో హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం వారికి ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించారు. పోలీసులు ఘటనా స్థలంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటన కారణంగా ఎక్స్‌ప్రెస్ వేపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులో వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. లక్నో విమానాశ్రయం నుండి సుల్తాన్‌పూర్‌లోని ప్రత్యేక ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో జరుగుతున్న విచారణకు రాహుల్ గాంధీ హాజరయ్యేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో అమిత్ షాపై రాహుల్ గాంధీ కొన్ని ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు సంబంధించి బీజేపీ నాయకుడు విజయ్ మిశ్రా 2018 ఆగస్టు 4న గాంధీపై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ ఎన్నో ఏళ్లుగా కొనసాగుతూ వస్తోండగా.. 2024 ఫిబ్రవరిలో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరైంది. ఈ కేసులో వాదనలు అక్టోబర్ 6న ప్రారంభమవ్వగా.. అక్టోబర్ 12న ముగిశాయి. అక్టోబర్ 26 మధ్యాహ్నం కోర్టు తీర్పును వెలువరించనుంది. దీంతో రాహుల్ గాంధీ కోర్టుకు హాజరయ్యేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ వస్తున్న క్రమంలో కోర్టు ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలీసు సిబ్బంది భారీగా మోహరించారు.

సంపాదకీయం

80 టీఎంసీల నీటి లక్ష్యం..

విద్యుత్ భర్పు ఆదా!

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై తెలంగాణ, మహారాష్ట్ర మధ్య కీలక చర్చలకు రంగం సిద్ధమైంది. ముంబైలో సీఎం రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమావేశంలో బ్యారేజీ ఎత్తును 148 మీటర్ల నుంచి 150--152 మీటర్లకు పెంచే ప్రతిపాదనపై చర్చించనున్నారు. నీటిని గ్రావిటీ ద్వారా తరలించడం, విద్యుత్ భర్పు తగ్గించడం, ముంపు ప్రభావంపై సాంకేతిక నివేదికలు ఈ భేటీలో కీలకంగా మారనున్నాయి.

తుమ్మిడిహట్టి దగ్గర 152 మీటర్ల ఖీఎాతో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరిస్తుందా? కేసీఆర్ హయాంలో 148 మీటర్లతో జరిగిన ఒప్పందాన్ని ప్రస్తుత సీఎం ఫడ్నవీస్ తిరగరాస్తారా? అసలు.. 152 మీటర్లకే తెలంగాణ ఎందుకు పట్టుబదుతోంది. మహారాష్ట్రకు ఉన్న అభ్యంత రాలేంటి?. ఇవాళ్టి భేటీ సీఎం రేవంత్ మహా సీఎం కు ఏం వివరించబోతున్నా రు?.. అనే వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం..




ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహట్టి దగ్గర 152 మీటర్ల ఖీఎాతో బ్యారేజీ నిర్మించాలని నిర్ణయించారు. దీంతో 160 టీఎంసీల నీటిని మళ్లించాలనేది లక్ష్యం. బ్యారేజీ ఎత్తు 148 మీటర్లకు కుదించడంతో 2.55 మీటర్ల వాటర్ హెడ్ తగ్గిపోయింది. ఫలితంగా 150 రోజుల పాటు నీటిని మళ్లించుకున్నా 44 టీఎంసీలకు మించి వాడుకోలేని పరిస్థితి. దీంతో కనీసం వంద టీఎంసీలైనా తరలించేలా బ్యారేజీ నిర్మించాలనేది ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకుంది. తుమ్మిడిహెట్టి దగ్గర వార్ధా నదిపై ఒకటి, వెన్‌గంగాపై మరోటి బ్యారేజీ ఒకే కాంప్లెక్స్‌గా కడతారు. లంభాకారంలో బ్యారేజీ నిర్మాణం ఉండనుంది. 152 మీటర్ల ఎత్తుతో ప్రతిపాదనలు సిద్ధం చేసినా.. మహారాష్ట్రపై ఒత్తిడి తెచ్చి కనీసం 150 మీటర్లకయినా అనుమతి సాధించాలని సీఎం రేవంత్ పట్టుదలతో ఉన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తుతో నిర్మించి, 76 కిలోమీటర్లు గ్రావిటీతో 80 టీఎంసీల జలాలను తరలించడంతో ఏటా రూ.383 కోట్ల కరెంట్ బిల్లుల భారం తప్పుతుందని ప్రభుత్వం లెక్క కట్టింది. 76 కిలోమీటర్లు గ్రావిటీతో, మరో 20 కిలోమీటర్ల మేర టన్నెల్ తవ్వి నీటిని వదిలితే 8.25 కిలోమీటర్లు గ్రావిటీతో నీళ్లు వెళ్లి సుందిళ్ల బ్యారేజీలో చేరతాయని మహారాష్ట్ర ముఖ్యమంత్రికి రేవంత్ వివరించనున్నారు. 2016లోనే 148 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మించుకునేందుకు ఒప్పందం జరిగింది. అయితే.. నీటి తరలింపు తక్కువగా ఉండటంతో.. ఆదిలాబాద్‌కే దాన్ని పరిమితం చేసి గోదావరి నుంచి ఎక్కువ నీటిని తీసుకునే కాళేశ్వరం డిజైన్ చేసి పూర్తి చేశారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రాణహిత-చేవెళ్ల కట్టి తీరతామని, తుమ్మిడిహెట్టి నిర్మిస్తామని చెప్పింది. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు కార్యాచరణను వేగవంతం చేసేందుకు ఏప్రిల్ 29న సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. మహారాష్ట్రతో సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. దీంతో మే 6న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అదే నెల 26న సీఎం రేవంత్? మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు లేఖలు రాశారు. బ్యారేజీ ఎత్తు, ముంపు ప్రభావంపై చర్చలకు సమయం కోరారు. కేంద్రం జోక్యం చేసుకోవాలంటూ జూన్ 11న ప్రధాని మోదీకి లేఖ రాయడంతో ఎామీ దీనిని కేంద్ర జల్‌శక్తి శాఖకు పంపింది. ఆగస్టు 5న ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసిన సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్.. జఖౌఆ పుణె అధ్యయనం ప్రకారం ం150 నుంచి ం152 మీటర్ల ఎత్తుతోనే విద్యుత్ అవసరం లేకుండా గ్రావిటీతో నీళ్లు అందుతాయని తెలిపారు. దీనిపై స్పందిం చిన కేంద్ర మంత్రి.. ఇరు రాష్ట్రాల అధికారులు, మంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలో కేంద్ర జల సంఘం చైర్మన్ ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల ఉన్నతాధికారుల భేటీ జరిగింది. సెప్టెంబర్ 3న పుణె సంస్థ రూపొందించిన బ్యాక్‌వాటర్ అధ్యయన నివేదికతో పాటు 148 నుంచి 152 మీటర్ల వరకు ముంపు ప్రభావాన్ని చూపే కాంటూర్ మ్యాపులను రాష్ట్ర ప్రభుత్వం మహారాష్ట్ర జలవనరుల శాఖకు సమర్పించింది. ఇందులో భాగంగా ముంబైలోని సహ్యాద్రి గెస్ట్ హౌస్‌లో నిర్వహించే ఇవాళ్టి భేటీలో బ్యారేజీ ఎత్తు పెంపు, అంతరాష్ట్ర అంశాలపై ఇరు రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, ఫడ్నవీస్ చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీని 150 మీటర్ల ఎత్తుతో కట్టినా, లేక 152 మీటర్ల ఎత్తుతో నిర్మించినా గ్రామాలు ముంపునకు గురి కావని రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు వేస్తోంది. 150 మీటర్ల ఎత్తుతో అయితే 413 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంటుంది. మహారాష్ట్రలోని చాప్రాల ఎకో సెన్సిటివిటీ జోన్‌లో 382 హెక్టార్లు ముంపునకు గురవుతుంది. తెలంగాణలో 450 హెక్టార్లు మహారాష్ట్రలో 1,256 హెక్టార్లు కలుపుకొని నదీ గర్భం 1,706 హెక్టార్లు ముంపునకు గురవుతుందని తేల్చారు. 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ కడితే 1174 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంటుందని, తెలంగాణలో 556 హెక్టార్లు, మహారాష్ట్రలో 1,600 హెక్టార్లు కలిపి మొత్తం 2వేల 156 హెక్టార్ల నదీ గర్భం ముంపునకు గురవుతుంది. 545 హెక్టార్ల చాప్రాల ఎకో సెన్సిటివిటీ జోన్ ముంపునకు గురవుతుందని పుణె సంస్థ అధ్యయనంలో తేలింది. ఇవే ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య చిక్కుముడిగా మారాయి. వీటిపై ఇద్దరు సీఎంలు ఒక అవగాహనకు వచ్చి ఒప్పందం చేసుకుంటారా? లేక ఎప్పటిలాగే చర్చలు ప్రతిష్ఠంభనలాగే మిగిలిపోతాయా అన్నది కొన్ని గంటల్లో తేలనుంది.

పండుగ సమయంలో గ్యాస్ బుక్ చేస్తున్నారా..?

అలర్ట్ జారీ చేసిన కేంద్రం..

గ్యాస్ సిలిండర్ల పంపిణీకి సంబంధించి డిస్ట్రిబ్యూటర్లకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. పండుగ సమయంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరా చేయాలని ఆదేశించింది. తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఢిల్లీ గ్యాస్ పంపిణీదారులు పిలుపునిచ్చిన సమ్మెను వ్యతిరేకించింది. సమ్మెను విరమించుకోవాలని సూచించింది.



దీపావళి పండుగ వస్తుండటంతో పెద్ద మొత్తంలో గ్యాస్ సిలిండర్ బుకింగ్స్ జరిగే అవకాశముంది. దీంతో వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గ్యాస్ సరఫరాలో అవాంతరాలు లేకుండా డెలివరీ చేసేందుకు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా గ్యాస్ పంపిణీ ఏజెన్సీలకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ధర్నాలు, నిరసనలను విరమించుకోవాలని సూచించింది. ప్రజలకు త్వరగా డెలివరీ అందించాలని సూచనలు జారీ చేసింది. తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఢిల్లీ వేదికగా నిరవధిక సమ్మె చేపట్టాలని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ నిర్ణయించారు. ఈ సమ్మెను ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎల్‌డిఐ) వ్యతిరేకించింది. అక్టోబర్ 26వ తేదీ నుంచి సమ్మెకు గ్యాస్ పంపిణీదారులు పిలుపునిచ్చారు. అయితే గ్యాస్ పంపిణీ చేసే డిస్ట్రిబ్యూటర్లు సమ్మెకు దిగితే సరఫరా వ్యవస్థపై ప్రభావం పడే అవకాశముంటుంది. పండుగ సీజన్ కారణంగా ప్రజలు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు పొందటంలో జాప్యం జరిగే ఛాన్స్ ఉంటుంది ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పండుగ సీజన్ కారణంగా సమ్మెను విరమించుకోవాలని సూచించింది. డిస్ట్రిబ్యూటర్లతో కేంద్ర పెట్రోలియం శాఖ చర్చలు జరుపుతోంది. వినియోగదారులకు సరఫరాను కొనసాగించాలని, పంపిణీ చేయడంలో జాప్యం జరగకూడదని హెచ్చరించింది. అయితే ఈ సమ్మెపై స్పందించిన ఎఫ్ఎల్‌డీఐ సంస్థ.. ఈ ఆందోళనలకు తమ మద్దతు లేదని ప్రకటించింది. పంపిణీదారులు ప్రభుత్వంతో చర్చలు జరపాలని సూచించింది. ప్రభుత్వంతో అర్థవంతమైన చర్చలు జరపడం ముఖ్యమని ఎఫ్ఎల్‌డీఐ తెలిపింది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, కేంద్ర పెట్రోలియంశాఖతో చర్చలు జరుపుతున్నామని, ప్రస్తుతం ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేసింది. త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని తాము ఆశిస్తున్నట్లు పేర్కొంది. చర్చల ద్వారా ఒక పరిష్కారం కనుగొనవచ్చని, నిర్ణయాత్మక చర్యలను పాటించాలని పేర్కొంది. ఏ కుటుంబానికి అసౌకర్యం కలగకుండా గ్యాస్ సరఫరాను కొనసాగించడమే తమ లక్ష్యమని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. డెలివరీ కమిషన్లు, ఈకేవైసీ ఛార్జీల చెల్లింపు గురించి ఏజెన్సీలు డిమాండ్ చేస్తున్నాయి. కాగా ప్రస్తుతం ఢిల్లీలో 14 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.942గా ఉండగా.. చెన్నైలో రూ.957గా కొనసాగుతోంది. అటు ముంబైలో రూ.941గా ఉంది.

పుట్టపర్తి అభివృద్ధికి కూటమి అభ్యర్థులకు
మద్దతివ్వండి

పుట్టపర్తి, అక్టోబరు 26 , అమరావతి వెలుగు : పుట్టపర్తి పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పల్లె








సింధూర రెడ్డి పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి చైర్మన్ అభ్యర్థి మేకల ఈశ్వర్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతివ్వాలని ఆమె ప్రజలను కోరారు. పుట్టపర్తిలోని సత్యమ్మ గుడి సర్కిల్ వద్ద సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. పట్టణంలో తాగునీటి సరఫరా, మురుగునీటి కాలువలు, రహదారుల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. పుట్టపర్తి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

పల్లె కుటుంబం ఆదరణను మరచిపోదు... తనను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి, వివిధ పదవుల్లో పనిచేసే అవకాశం కల్పించిన పుట్టపర్తి ప్రాంత ప్రజల ఆదరణను పల్లె కుటుంబం ఎప్పటికీ మరచిపోదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. ప్రజలు అందించిన అభిమానానికి కృతజ్ఞతగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రాంతంలో విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటు, పెడబల్లి సమీపంలో జీన్స్ ప్యాంట్ల తయారీ పరిశ్రమ, 193 చెరువులకు నీటిని అందించే కార్యక్రమాలు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు లభిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి తరఫున చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకల ఈశ్వర్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలపాలని పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నదే తమ లక్ష్యమని వివరించారు.

కూటమి నాయకుల ప్రచారం.. సత్యమ్మ గుడి సర్కిల్ వద్ద నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేకల ఈశ్వర్ పాల్గొని ప్రజలను కలుసుకున్నారు. జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్, డాక్టర్ పల్లపు తిరుపతేంద్ర,తోట్ల గంగాధర్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రామ్ లక్ష్మణ్ సోదరులు, మార్కెట్ యార్డు ఛైర్మన్ పూల శివప్రసాద్‌తో పాటు తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ఠ ఏర్పాట్లు

పుట్టపర్తి, అక్టోబరు26, అమరావతి వెలుగు : శ్రీ సత్యసాయి జిల్లాలో మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు విస్తృత




ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల ప్రత్యేక పరిశీలకుడు పి. అరుణ్‌బాబు, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌తో కలిసి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలు, సిబ్బంది కేటాయింపు, భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 1,778 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతోపాటు 12,400 మందికి పైగా సిబ్బందిని కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాలోని ధర్మవరం, హిందూపురం, కదిరి, పుట్టపర్తి, పెనుకొండ మున్సిపాలిటీలు, మడకశిర నగర పంచాయతీ పరిధిలోని 218 వార్డులకు నవంబరు 1న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో 3,85,168 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 458 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, వీటిలో 298 సాధారణ, 101 సున్నితమైన, 59 అతి సున్నితమైన కేంద్రాలుగా గుర్తించారు. పోలింగ్ నిర్వహణకు రిజర్వు సిబ్బందితో కలిపి 3,298 మందిని నియమించారు. 36 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, 351 కేంద్రాల్లో వీడియోగ్రఫీ ఏర్పాటు చేయనున్నారు. నవంబరు 2న అవసరమైన చోట రీపోలింగ్, నవంబరు 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకూ భారీ ఏర్పాట్లు: జిల్లాలోని ధర్మవరం, పెనుకొండ, పుట్టపర్తి, కదిరి రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 32 మండలాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. జిల్లాలోని 32 జెడ్పీటీసీ స్థానాలకు 316 నామినేషన్లు దాఖలు కాగా, పరిశీలన అనంతరం 234 చెల్లుబాటయ్యాయి. 397 ఎంపీటీసీ స్థానాలకు 2,521 నామినేషన్లు దాఖలు కాగా, 1,949 చెల్లుబాటయ్యాయి. ఈ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 11,65,917 మంది ఓటర్లు ఉండగా, 1,320 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 312 సాధారణ, 469 సున్నితమైన, 539 అతి సున్నితమైన కేంద్రాలుగా గుర్తించారు. ఎన్నికల విధుల కోసం 103 జోన్లు, 156 రూట్లుగా విభజించి 9,120 మంది సిబ్బందిని నియమించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా అక్టోబరు 27న నామినేషన్ల ఉపసంహరణ, తుది అభ్యర్థుల జాబితా ప్రకటన ఉంటుంది. నవంబరు 3న పోలింగ్, నవంబరు 5న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అతి సున్నితమైన కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయడంతోపాటు స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచనున్నారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. వివరాలకు 08555-289039 నంబరును సంప్రదించవచ్చు.

వాల్మీకి ఆదర్శాలు సమాజానికి మార్గదర్శకం

పుట్టపర్తి, అక్టోబరు 26, అమరావతి వెలుగు : శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనం





గా నిర్వహించారు. ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి సందర్భంగా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య పాల్గొన్నారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి సమాజంలో నైతిక, సామాజిక విలువల పెంపునకు విశేషంగా కృషి చేశారని తెలిపారు. రామాయణంలోని పాత్రలు, ఆదర్శాలు నేటికీ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సమాజానికి ఉత్తమ మార్గాన్ని చూపిన మహనీయుల జీవితాలను స్మరించుకోవడం, వారి ఆశయాలను ఆచరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి, కలెక్టరేట్, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టపర్తిలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన
డీఎస్పీ మాణిక్యరావు

పుట్టపర్తి , అక్టోబరు 26, అమరావతి వెలుగు : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పుట్టపర్తిలోని చిన్నంపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద చేపట్టిన




ఏర్పాట్లను డీఎస్పీ మాణిక్యరావు సోమవారం పరిశీలించారు. ఆర్డీఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్, పుట్టపర్తి పట్టణ సీఐ యువరాజుతో కలిసి కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు, ఇతర సదుపాయాలను సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని డీఎస్పీ మాణిక్యరావు సంబంధిత అధికారులకు సూచించారు. స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చాయ్ పే చర్చతో మేకల ఈశ్వర్ విజయానికి
కూటమి నేతల ప్రచారం

పుట్టపర్తి, అక్టోబరు 26, అమరావతి వెలుగు : పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేకల ఈశ్వర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కూటమి నాయకులు ప్రజలను అభ్యర్థించారు. మున్సిపాలిటీ



పరిధిలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న కడప హోటల్ వద్ద సోమవారం నిర్వహించిన 'చాయ్ పే చర్చ' కార్యక్రమంలో భాగంగా ప్రజలకు టీ పంపిణీ చేస్తూ గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి మేకల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు.

గాజు గ్లాసు గుర్తుకు ఓటేయండి... చైర్మన్ అభ్యర్థి మేకల ఈశ్వర్ విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజలతో మమేకమవుతూ గాజు గ్లాసు గుర్తును విస్తృతంగా ప్రచారం చేశారు. పుట్టపర్తి అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

26వ వార్డు అభ్యర్థికి మద్దతుగా ప్రచారం... అనంతరం 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ జయరామ్ విజయాన్ని కాంక్షిస్తూ కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ పూల శివప్రసాద్ పాల్గొని కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'జగనన్నను మర్చిపోకండి.. డ్వాక్రా రుణాల మాఫీ కావాలంటే..
జగనన్న మళ్లీ రావాలి' : దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి, అక్టోబరు 26, అమరావతి వెలుగు : పుట్టపర్తి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట












శ్రీధర్‌రెడ్డి పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించారు. వైఎస్సార్సీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి అవినాష్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున ఓట్లు అభ్యర్థిస్తూ, స్థానిక ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. ప్రచారంలో భాగంగా డ్వాక్రా రుణాల మాఫీ, మహిళా సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రధానంగా నిలిచాయి.

జగనన్నను మర్చిపోవద్దంటూ పిలుపు... డ్వాక్రా రుణాల మాఫీ కావాలన్నా, మహిళలకు సంక్షేమ పథకాలు అందాలన్నా జగనన్న మళ్లీ అధికారంలోకి రావాలని శ్రీధర్‌రెడ్డి కోరినట్లు ప్రచారంలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఆసరా, చేయూత వంటి పథకాలను గుర్తుచేస్తూ, వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. మహిళలు, ముస్లిం మైనారిటీల సంక్షేమం, పుట్టపర్తి జిల్లా కేంద్రంగా మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

అవినాష్‌కు మద్దతుగా ప్రత్యేక ప్రచారం.. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి అవినాష్‌ను ముందుకు తీసుకొస్తూ, యువ నాయకత్వానికి అవకాశం కల్పించాలని శ్రీధర్‌రెడ్డి కోరారు. అవినాష్ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వార్డుల్లోని సమస్యలను తెలుసుకుని పట్టణ అభివృద్ధికి కృషి చేయగలరని ఆయన పేర్కొన్నారు. ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, ఆప్యాయంగా పలకరించడం ద్వారా ప్రచారాన్ని కొనసాగించారు.

చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున ఓట్ల అభ్యర్థన... నవంబర్ 1న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థి అవినాష్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున శ్రీధర్‌రెడ్డి ఓట్లు అభ్యర్థించారు. వైఎస్సార్సీపీ అభ్యర్థులకు సంబంధించిన ప్రచారంలో ఫ్యాన్ గుర్తును ప్రస్తావిస్తూ, పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను ప్రజల ముందుంచారు. గత ప్రభుత్వ హయాంలో పుట్టపర్తి జిల్లా కేంద్రంగా ఏర్పడిన విషయాన్ని గుర్తుచేస్తూ, జిల్లా కార్యాలయాల ఏర్పాటు, రహదారులు, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డు అభివృద్ధికి సహకరించండి

పుట్టపర్తి , అక్టోబరు 26, అమరావతి వెలుగు : వ్యవసాయ మార్కె ట్ యార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు మార్కెట్‌యార్డు అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ పూల శివప్రసాద్ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె. శ్రీనివాసులును కోరారు. ఎన్నికల పరిశీలకుడి హోదాలో పుట్టపర్తికి వచ్చిన డైరెక్టర్ కె. శ్రీనివాసులును స్థానిక శాంతి భవన్‌లో చైర్మన్ పూల శివ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్రపటాన్ని జ్ఞాపికగా అందించారు. అనంతరం మార్కెట్‌యార్డు పనితీరు, రైతులకు అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాల మెరుగుదల, రైతులు, వ్యాపా రులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించి, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా సహకరించాలని డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై కె. శ్రీనివాసులు సానుకూలంగా స్పందిస్తూ, మార్కెట్ యార్డు సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి శాఖ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం ద్వారా మార్కెట్‌యార్డు అభివృద్ధికి మరింత అవకాశం కలుగుతుందని చైర్మన్ పూల శివప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు కార్యదర్శి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ జడ్పీటీసీ అభ్యర్థులను గెలిపించాలి

కొత్తచెరువు, అక్టోబరు26, అమరావతి వెలుగు : కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఆదరాభిమానాలు చూపి, జడ్పీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ తోపు పిలుపునిచ్చారు. సోమవారం కొత్తచెరువు జడ్పీ హాలులో తనకల్లు, నల్లచెరువు, గాండ్లపెంట, తలుపుల జడ్పీటీసీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో భూ పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రూపాయికే కిలో బియ్యం తదితర ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. ప్రజలకు మేలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తనకల్లు జడ్పీటీసీ అభ్యర్థి సురేందర్ నాయక్, నల్లచెరువు అభ్యర్థి బాబా ప్రకృతి, గాండ్లపెంట అభ్యర్థి రామ్‌రెడ్డి, తలుపుల అభ్యర్థి హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాన్ని రక్షించండి

కదిరి, అక్టోబరు26, అమరావతి వెలుగు : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం చారిత్రక అవశ్యకత అని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరేడ్డి తులసిరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షా నవాజ్ అన్నారు. సోమవారం కదిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతల క్షీణత, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, కరువు, మాఫియా కార్యకలాపాలు, మద్యం, గంజాయి సమస్యలు, అధిక అప్పులు, ప్రజాస్వామ్య విలువల క్షీణతపై ప్రభుత్వాలను విమర్శించారు. వైకాపా పాలనతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. ఈ ఏడు అంశాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాన్ని రక్షించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కదిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లాబకాష్, గాండ్లపెంట జడ్పీటీసీ అభ్యర్థి రామిరెడ్డి, కదిరి రూరల్ మండల జడ్పీటీసీ అభ్యర్థి నాగేంద్ర, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



పుట్టపర్తిలో ఖరీదైన హోటళ్లపై ఆహార నియంత్రణ అధికారుల

మెరుపు దాడులు

గడువు ముగిసిన ముడి సరుకులు, మిగిలిపోయిన ఆహార పదార్థాల నిల్వ గుర్తింపు.. నిబంధనలు ఉల్లంఘిస్తే శాశ్వతంగా మూసివేస్తామని హెచ్చరిక

పుట్టపర్తి, అక్టోబరు26, అమరావతి వెలుగు : ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో భక్తులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాల్సిన బాధ్యతను విస్మరిస్తే సహించేది లేదని రాష్ట్ర ఆహార నియంత్రణ సంచాలకుడు పి. అరుణ్‌బాబు హెచ్చరించారు. సత్యసాయిబాబా మహాసమాధిని దర్శించుకునేందుకు దేశవిదేశాల నుంచి వచ్చే భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆదివారం రాత్రి ఆయన స్వయంగా ఆహార నియంత్రణ అధికారులతో కలిసి పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నిల్వ, నాణ్యత, పరిశుభ్రతలో లోపాలను గుర్తించి, గడువు ముగిసిన ముడి సరుకులు, విక్రయానికి అనర్హమైన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలను ఉల్లంఘించిన సంస్థలపై చర్యలు చేపట్టారు.

అందమైన అలంకరణలు.. లోపల నాణ్యత లేని ఆహార పదార్థాలు!... పుట్టపర్తిలోని సాయి టవర్స్, సాయి మా, నీమ్ ట్రీ, సాయి ప్యాలెస్ హోటల్‌లో నిర్వహించిన తనిఖీల్లో పలు లోపాలను రాష్ట్ర ఆహార నియంత్రణ సంచాలకుడు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. బయటకు ఆకర్షణీయమైన అలంకరణలతో కనిపించే హోటల్‌లో వినియోగదారులకు అందించే ఆహార పదార్థాల తయారీ, నిల్వ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు పరిశీలనలో వెల్లడైందని పేర్కొన్నారు. గడువు ముగిసిన ముడి సరుకులను నిల్వ ఉంచడంతో పాటు, ఒకరోజు తయారు చేసి మిగిలిపోయిన ఆహార పదార్థాలను మరుసటి రోజు మళ్లీ వేడి చేసి వినియోగదారులకు అందిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇటువంటి చర్యలు వినియోగదారుల ఆరోగ్యానికి ముప్పు కలిగించడమే కాకుండా, వారిని మోసగించడమేనని అరుణ్‌బాబు హెచ్చరించారు.

పలు హోటళ్లలో తనిఖీలు.. ఆహార పదార్థాల స్వాధీనం... పట్టణంలోని సాయి టవర్స్, సాయి మా, నీమ్ ట్రీ, సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి సమీపంలోని సాయి ప్యాలెస్ తదితర హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నిల్వ, నాణ్యత, పరిశుభ్రతలో లోపాలను గుర్తించి, గడువు ముగిసిన ముడి సరుకులు, విక్రయానికి అనర్హమైన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలను ఉల్లంఘించిన సంస్థలపై చర్యలు చేపట్టారు.









ఆయన స్వయంగా ఆహార నియంత్రణ అధికారులతో కలిసి పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నిల్వ, నాణ్యత, పరిశుభ్రతలో లోపాలను గుర్తించి, గడువు ముగిసిన ముడి సరుకులు, విక్రయానికి అనర్హమైన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలను ఉల్లంఘించిన సంస్థలపై చర్యలు చేపట్టారు.

అందమైన అలంకరణలు.. లోపల నాణ్యత లేని ఆహార పదార్థాలు!... పుట్టపర్తిలోని సాయి టవర్స్, సాయి మా, నీమ్ ట్రీ, సాయి ప్యాలెస్ హోటల్‌లో నిర్వహించిన తనిఖీల్లో పలు లోపాలను రాష్ట్ర ఆహార నియంత్రణ సంచాలకుడు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. బయటకు ఆకర్షణీయమైన అలంకరణలతో కనిపించే హోటల్‌లో వినియోగదారులకు అందించే ఆహార పదార్థాల తయారీ, నిల్వ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు పరిశీలనలో వెల్లడైందని పేర్కొన్నారు. గడువు ముగిసిన ముడి సరుకులను నిల్వ ఉంచడంతో పాటు, ఒకరోజు తయారు చేసి మిగిలిపోయిన ఆహార పదార్థాలను మరుసటి రోజు మళ్లీ వేడి చేసి వినియోగదారులకు అందిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇటువంటి చర్యలు వినియోగదారుల ఆరోగ్యానికి ముప్పు కలిగించడమే కాకుండా, వారిని మోసగించడమేనని అరుణ్‌బాబు హెచ్చరించారు.

పలు హోటళ్లలో తనిఖీలు.. ఆహార పదార్థాల స్వాధీనం... పట్టణంలోని సాయి టవర్స్, సాయి మా, నీమ్ ట్రీ, సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి సమీపంలోని సాయి ప్యాలెస్ తదితర ఆహార విక్రయ కేంద్రాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. శీతలీకరణ పెట్టెల్లో నిల్వ ఉంచిన కుళ్లిపోయిన ఆహార పదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గడువు ముగిసిన ఆహార పదార్థాల పొట్లాలు, నూడుల్స్‌ను కూడా స్వాధీనం చేసుకుని, వినియోగానికి పనికిరాని పదార్థాలను తొలగించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించని కొన్ని కేంద్రాలపై చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

పునరావృతమైతే కేసులు.. శాశ్వత మూసివేత తప్పదు.. పుట్టపర్తికి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, వారికి నాణ్యమైన ఆహారం అందించడం హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యాల బాధ్యత అని అరుణ్‌బాబు స్పష్టం చేశారు. ముడి సరుకులు, వండిన ఆహార పదార్థాలను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిల్వ చేయాలని, గడువు ముగిసిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని సూచించారు. ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తూ భక్తుల ఆరోగ్యంతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి ఉల్లంఘనలు పునరావృతమైతే కేసులు నమోదు చేయడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుని హోటళ్లు, రెస్టారెంట్లను శాశ్వతంగా మూసివేసే స్థాయిలో చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

అప్రమత్తమైన హోటళ్ల నిర్వాహకులు... రాష్ట్ర స్థాయి అధికారి స్వయంగా రంగంలోకి దిగి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకుల్లో అప్రమత్తత నెలకొంది. ఆహార భద్రతా ప్రమాణాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవనే హెచ్చరికలు జారీ అయ్యాయి. భక్తులకు సురక్షితమైన ఆహారం అందించడమే లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.



ధర్మవరం అభివృద్ధికి ఎన్డీఏ అభ్యర్థులను

గెలిపించండి

ధర్మవరం, అక్టోబరు 26, అమరావతి వెలుగు : ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ నాయకులు ఓటర్లను కోరారు. సోమవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి, ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. బీజేపీ తరఫున పోటీ చేస్తున్న 11 మంది కౌన్సిలర్ అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి రాజకీయ స్టంట్లకు స్వస్తి పలికి, గత ఐదేళ్ల పాలనపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. పోలీసు అధికారులపై ఆరోపణలు చేస్తే తగిన ఆధారాలు చూపించాలని సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం పోలీసు వ్యవస్థను వివాదాల్లోకి లాగడం సరికాదన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో కదిరి గేట్ ఫ్లైఓవర్ బాధితులకు అదనంగా సుమారు రూ.12 కోట్ల పరిహారం అందేలా కృషి చేశారని తెలిపారు. అలాగే రూ.40 కోట్లతో చేనేత క్లస్టర్, రూ.100 కోట్లకు పైగా అంచనా వ్యయంతో ధర్మవరం చెరువు అభివృద్ధి పనులకు కృషి చేస్తున్నట్లు వివరించారు. పట్టణ అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జింక చంద్ర, గొట్లూరు చంద్ర, పామిశెట్టి శివశంకర్, తులసిదాస్, జూటూరు వెంకటేష్, సోమ్లా నాయక్, గుండా పుల్లయ్య, జమీర్, పూలకుంట్ల మహేష్, శంకరపస్వామి తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ అనంతరం క్యాడర్ సమావేశం

కదిరి, అక్టోబరు 26, అమరావతి వెలుగు : నల్లచెరువు జెడ్పీటీసీ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కదిరి పట్టణంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో క్యాడర్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి పరిటాల శ్రీరామ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి నల్లచెరువు మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





కదిరి 8వ వార్డులో...

కూటమి ప్రచారం జోరు

కదిరి, అక్టోబరు 26, అమరావతి వెలుగు : శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని 8వ వార్డులో కూటమి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, నియోజకవర్గ పరిశీలకుడు చెంచయ్య నాయుడు, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి కలిసి వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. నవంబరు 1న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు తమ రెండు ఓట్లను కూటమి అభ్యర్థులకే వేసి, చైర్‌పర్సన్ అభ్యర్థి షేక్ అర్షియా భానుతోపాటు వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కోరారు. ప్రచారానికి వచ్చిన నాయకులకు స్థానికులు ఆత్మీయ స్వాగతం పలికి, హారతులు ఇచ్చారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ పట్ల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. కదిరి పట్టణ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి విజయాన్ని అందించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.





గోరంట్ల 4వ గోవ ఎంపీటీసీ అభ్యర్థిగా మేదర శ్రీనివాసులు

గోరంట్ల , అక్టోబరు 26, అమరావతి వెలుగు : మండలంలోని 4వ గోవ ఎంపీటీసీ స్థానానికి ఎన్డీఏ కూటమి తరఫున తెలుగుదేశం, జనసేన పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేదర శ్రీనివాసులుకు బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బీ ఫారం అందజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ అధ్యక్షుడు గోరంట్ల మోహన్ శేఖర్ ఆశీర్వాదంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల బీజేపీ అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటాచలం, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి బజంత్రీ శంకర్, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by : JANAPATI VENKATA RAMESH BABU, #1-1189-21A, NGO Colony, KADIRI - 515591, Anantapuramu (Dist.), AP (State) and Printed at M/s AK PUBLICATIONS, #1-1189-2A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist), AP (State) and Published at #1-1189-21A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist.), (A.P), Editor : JANAPATI VENKATA RAMESH BABU, RNI No. APTEL / 2022 / 85169, E-mail : amaravathivelugu@gmail.com, Cell: 9440814576